# బీటెక్ విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్



**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టి.కిషన్ కుమార్‌రెడ్డి తదితరులు**

బాలానగర్: అధ్యాపకుల నైపుణ్యాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జేఎన్టీయూహెచ్ వీసీ టి.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. జేఎన్టీయూలో నూతనంగా బీటెక్ కోర్సులో చేరిన విద్యార్థులకు సోమవారం ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఆరోగ్యకరమైన విద్యా వాతావరణాన్ని కొనసాగించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల శ్రద్ధ వహించి తరచూ పర్యవేక్షించాలన్నారు. కాన్సెప్ట్‌లు, లాబొరేటరీ లెర్నింగ్, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు బలమైన విద్యా విధానం కలిగి ఉన్న కొత్త అభ్యాసన నమూనాకు అనుగుణంగా విద్యార్థులు మారాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ కె.విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, వర్సిటీ ప్రిన్సిపాల్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ ప్రొఫెసర్ టీకేకే రెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మారుతున్న పరిజ్ఞానాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇంజినీరింగ్ మొదటి ఏడాదిలో ప్రవేశం తీసుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు జేఎన్ ఆడిటోరియంలో నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే.. సరికొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రఘురాం మాట్లాడుతూ.. క్యాంపస్‌లో ఉన్న అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అకడమిక్ క్లబ్‌ల వివరాలను వివరించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు ఆయా విభాగాలను సందర్శించారు. కార్యక్రమంలో సీఆర్‌సీ ఛైర్‌పర్సన్ డాక్టర్ వి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

- **జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): లక్ష్యాలను ఎంచుకొని అందుకునేలా ఇంజనీరింగ్ విద్యను కొనసాగించాలని బీటెక్ ఫస్టియర్ విద్యార్థులకు జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎప్‌సెట్ కౌన్సెలింగ్ ద్వారా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు సోమవారం ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కాన్సెప్ట్స్, లాబొరేటరీ లెర్నింగ్, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు, టెక్నికల్ రైటింగ్ వంటి అభ్యాస నమూనాకు అనుగుణంగా మారాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు 4 ఏళ్ల తర్వాత ఉద్యోగాల కోసం వెతుకులాట కంటే, ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగాలని ఆకాంక్షించారు.



ఓరియెంటేషన్‌ను ప్రారంభిస్తున్న వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి

సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేలా, డిమాండ్ ఆధారిత పరిశోధనలు నిర్వహించాలని ప్రోత్సహించారు.

యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, జేఎన్‌టీయూ కుటుంబంలోకి కొత్తగా ప్రవేశించిన విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. తల్లిదండ్రులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని పర్యవేక్షించాలని కోరారు. యూనివర్సిటీ ప్రతిష్ఠ పెరిగితే లబ్ధిదారులు విద్యార్థులేనని, దిగజార్చుకుంటే నష్టపోయేదీ వారేనన్నారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, యూనివర్సిటీలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాల్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆచార్యుల నుంచి నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ కెరీర్‌కు జేఎన్‌టీయూ గేట్‌వే లాంటిదని చెప్పారు. క్రియేటివిటీ, క్రిటికల్ థింకింగ్, కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీలను ఉపయోగించుకొని కెరీర్‌కు బాటలు వేసుకోవచ్చన్నారు. క్లాస్‌రూమ్ కాంప్లెక్స్ చైర్‌పర్సన్ పార్వతి, విభాగాధిపతులు సత్యనారాయణ, జనార్దన్, సైదానాయక్, మాధవీకుమారి, నాగశారద, సుప్రీతి, నాగసుజాత, విద్య పాల్గొన్నారు.


# బీటెక్ విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్



**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టి.కిషన్ కుమార్‌రెడ్డి తదితరులు**

బాలానగర్: అధ్యాపకుల నైపుణ్యాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జేఎన్టీయూహెచ్ వీసీ టి.కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. జేఎన్టీయూలో నూతనంగా బీటెక్ కోర్సులో చేరిన విద్యార్థులకు సోమవారం ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఆరోగ్యకరమైన విద్యా వాతావరణాన్ని కొనసాగించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల శ్రద్ధ వహించి తరచూ పర్యవేక్షించాలన్నారు. కాన్సెప్ట్‌లు, లాబొరేటరీ లెర్నింగ్, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు బలమైన విద్యా విధానం కలిగి ఉన్న కొత్త అభ్యాసన నమూనాకు అనుగుణంగా విద్యార్థులు మారాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ కె.విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, వర్సిటీ ప్రిన్సిపాల్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ.రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.